TS-27-0016491

ప్రజా పక్షం.. ప్రజా గొంతు..

జయ జయహే

సూర్యోదయం

హైదరాబాద్ | సంపుటి -2 | సంచిక -143 | పేజీలు : 8 | ఎడిటర్ : శివకృష్ణ | ఆదివారం 6 సెప్టెంబర్ 2026 | వెల : 4/-

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న సూర్యోదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 9515342857

రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

- అధికారులకు కీలక సూచనలు చేసిన స్పీకర్, ఛైర్మన్
- అసెంబ్లీ సమావేశాల నిర్వహణ, వసతులపై స్పీకర్, మండలి ఛైర్మన్ ఆధ్వర్యంలో సమావేశం
- సభ్యులు కోరిన సమాచారం త్వరగా అందించాలని స్పీకర్ ఆదేశం - భద్రతా ఏర్పాట్లపై ఆరా
- సభలో ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు

హైదరాబాద్

సోమవారం నుంచి తెలంగాణ అసెంబ్లీ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశించారు. సభ్యులు కోరిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని అధికారులకు సూచించారు. సమావేశాల నిర్వహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్? కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శాసన వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ అధికారులు, డీజీపీ, పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు. గత సమావేశాల కంటే వేగంగా, - మిగతా3లో

డ్రగ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

- 'మొబైల్ వినియోగానికి క్రీడలే పరిష్కారం'
- 'విద్యార్థుల్లో డ్రగ్స్, స్క్రీన్ టైం విషయంలో అప్రమత్తంగా ఉండాలి'
- ఉపాధ్యాయులకు ప్రధాని మోదీ సూచన
- విద్యార్థుల్లో మాదకద్రవ్యాల వినియోగంపై ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని మోదీ సూచన
- పిల్లలు మొబైల్ ఫోన్లకు బానిస కాకుండా క్రీడల వైపు మళ్లించాలని పిలుపు

ఇక సిరిసిల్ల, సిద్ధిపేటలపై దండయాత్రే

- సీట్లు పెరిగితే 117, ఇప్పుడున్నవే అయితే 90 గెలుస్తాం
- వచ్చేసారి కూడా తెలంగాణలో ఇందిరమ్మ పాలన వస్తుంది.
- వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే
- నకిరేకల్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ శ్రీకారం
- రూ.32 కోట్లతో నిర్మించిన 100 పడకల ఆస్పత్రిని ప్రారంభించిన సీఎం
- నకిరేకల్‌లోని రాజీవ్‌గాంధీ మినీ స్టేడియంలో బహిరంగ సభలో పాల్గొన్న రేవంత్
- ప్రజాపాలన పోవాలి పాపాల ఖైరవుడు రావాలి అని వాళ్లు కోరుకుంటున్నారు
- తమ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం

హైదరాబాద్

ఏ విషయంపైనైనా చర్చించేందుకు తాను సిద్ధమన్న సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీకి రావాలని బీఆర్?ఎస్ అధినేత కేసీఆర్‌కు సవాల్ విసిరారు. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రిని ప్రారంభించిన అనంతరం, స్థానిక రాజీవ్‌గాంధీ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఏడాదిపాటు రాకపోతే తొలగిస్తామని, వెయ్యి రోజుల్లో కేసీఆర్‌కు రూ.22 కోట్లు ఖర్చయ్యిందని, ప్రభుత్వ సొమ్ము తీసుకొని అసెంబ్లీకి రావట్లేదని అన్నారు. ప్రజల సొమ్ము తిని ప్రజా సమస్యలు ప్రస్తావించరా? అని నిలదీశారు. బీఆర్ఎస్ అనే మొక్కను తెలంగాణలో మొలకెత్తనివ్వమని, సిరిసిల్ల, సిద్ధిపేటలోనూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఈ నెలఖరుకు వస్తా, సిరిసిల్లపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తా, వచ్చే నెలలో సిద్దిపేటకు వస్తా, కాస్కోండి కల్వకుంట్ల కుటుంబమా?, సీట్లు పెరిగితే 117 సీట్లు గెలుస్తాం, ఇప్పుడున్న సీట్లే ఉంటే 90 సీట్లు గెలుస్తాం' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాపాలన పోవాలి - మిగతా3లో

ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో కీలక మార్పులు

- పలు రాష్ట్రాలకు కొత్త ఏఐసీసీ ఇన్‌ఛార్జ్‌ల నియామకం
- పలు రాష్ట్రాలకు కొత్త ఏఐసీసీ ఇన్‌ఛార్జ్‌లను నియమించిన కాంగ్రెస్ అధిష్టానం
- ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల బాధ్యులుగా పీవీ మోహన్ నియామకం
- ఆదేశాలు జారీ చేసిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్

అసెంబ్లీ ఎన్నికల వేళ 4 రాష్ట్రాల్లో జనగణన

- ఈ డిసెంబర్ 1 నుంచే షురూ!
- ఉత్తరాఖండ్, గోవా, ఉత్తర్‌ప్రదేశ్, పంజాబ్‌లో జనగణన షెడ్యూల్ రిలీజ్
- 2026 డిసెంబర్ 1 నుంచి 2027 జనవరి 4 వరకు నిర్వహణ
- వచ్చే ఏడాదే 4 రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు

ఫ్యూచర్ సిటీలో మెగా ప్రాజెక్ట్

- తెలంగాణకు భారీ డేటా సెంటర్.. రూ.70 వేల కోట్ల పెట్టుబడి!
- 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్లు
- తెలంగాణ ప్రభుత్వం, టీసీఎస్, హైపర్ వాల్ట్ ప్రతినిధుల మధ్య అవగాహన ఒప్పందం
- తెలంగాణలో ఓపెన్ ఏఐకు అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసే దిశగా ఈ ప్రాజెక్టు కీలకం
- తెలంగాణను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడంలో.. భారీ పెట్టుబడులు కీలక పాత్ర పోషిస్తాయి
- టాటా, టీసీఎస్, హైపర్ వాల్ట్ వంటి సంస్థల భారీ పెట్టుబడులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తాయి

హైదరాబాద్

తెలంగాణలో భారీ పెట్టుబడులకు మరో అడుగు పడింది. దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్లలో ఒకటిగా నిలిచే ప్రాజెక్టును రాష్ట్రానికి తీసుకురావడానికి ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది. సుమారు రూ.70 వేల కోట్ల పెట్టుబడితో.. 1 గిగావాట్ సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. హైదరాబాద్ సమీపంలోని.. కొంగరకలాన్ ఫ్యూచర్ సిటీలో ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమక్షంలో.. తెలంగాణ ప్రభుత్వం, టీసీఎస్, హైపర్ వాల్ట్ ప్రతినిధుల మధ్య అవగాహన ఒప్పందం - మిగతా3లో

కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లే

- ఢిల్లీలో కేబినెట్ విస్తరణపై చర్చ జరగలేదు
- కేవలం కొండా సురేఖ, చిన్నా రెడ్డి అంశంపై మాత్రమే చర్చ జరిగింది
- కేబినెట్ విస్తరణపై హై కమాండ్ నుండి ఎలాంటి సమాచారం లేదు
- మంత్రివర్గ విస్తరణ ఎప్పుడు చేయాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఇష్టం

సురేఖ ఎపిసోడ్, కేబినెట్ విస్తరణపై మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్

తెలంగాణలో కేబినెట్ విస్తరణ అంశం, కొండా సురేఖ ఎపిసోడ్‌పై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సురేఖను కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నించినట్టు ఆయన చెప్పుకొచ్చారు. అలాగే, కేబినెట్ విస్తరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇష్టానుసారం జరుగుతుందని తెలిపారు. మీడియా చిట్ చాట్‌లో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. 'కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లే. ఢిల్లీలో కేబినెట్ విస్తరణపై చర్చ జరగలేదు. కేవలం కొండా సురేఖ, చిన్నా రెడ్డి అంశంపై మాత్రమే చర్చ జరిగింది. కేబినెట్ విస్తరణపై హై కమాండ్ నుండి - మిగతా3లో

మీడియా రంగం విశ్వసనీయత కోల్పోతోంది

- నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు
- ప్రజాస్వామ్యానికి మీడియా, న్యాయవ్యవస్థ కీలకం
- మీడియా రంగంలో విశ్వసనీయత సంక్షోభం సమస్య మరింత తీవ్రమైంది
- ప్రజాస్వామ్య పురోగతికి స్వతంత్ర మీడియా ఎంతో ముఖ్యం
- ప్రజలు, సమాజం కోసం పనిచేస్తే క్రెడిబిలిటీ తిరిగి సాధించొచ్చని సూచనలు

ప్రజా పక్షం.. ప్రజా గొంతు..
జయ జయహే
సూర్యోదయం
https://suryodhayam.com/
https://epaper.suryodhayam.com/
MANA SHOW
ఆదివారం
6 సెప్టెంబర్
2026

నాలెడ్జ్ ఐకాన్ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

విద్యార్థులే ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి తరగతుల నిర్వహణ

గురువుల సేవలను స్మరించుకుంటూ భావోద్వేగంగా నిర్వహించిన కార్యక్రమం

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 05 (సూర్యోదయం):

ఉపాధ్యాయుల సేవలు, త్యాగాలు , సమాజ నిర్మాణంలో వారి పాత్రను స్మరించుకుంటూ సూరారంలోని నాలెడ్జ్ ఐకాన్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి, మహోన్నత విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల యాజమాన్యం పాల్గొనడంతో ఉత్సాహభరితంగా సాగింది.ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా విద్యార్థులే ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి తరగతులను నిర్వహించారు. ఉపాధ్యాయుల పాత్రలోకి ప్రవేశించిన విద్యార్థులు వివిధ అంశాలపై పాఠాలు బోధిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు. ఆత్మవిశ్వాసంతో తరగతులను నిర్వహించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఉపాధ్యాయుల స్థానంలో నిలబడి పాఠాలు బోధించడం ద్వారా గురువు వృత్తిలో ఉన్న బాధ్యత, సహనం, అంకితభావం , కృషిని విద్యార్థులు ప్రత్యక్షంగా అనుభవించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు ఉపాధ్యాయుల పట్ల మరింత గౌరవాన్ని పెంచిందని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమకు జ్ఞానాన్ని అందిస్తూ భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఉపాధ్యాయుల పట్ల ప్రేమ, గౌరవం మరియు కృతజ్ఞతలను వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ మేడమ్ , కరస్పాండెంట్ ఎం.వై. రాజేష్ కుమార్ ఆశీర్వాదాలను తీసుకున్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన పాఠశాల యాజమాన్యానికి విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.వై. రాజేష్ కుమార్ మాట్లాడుతూ, "ఉపాధ్యాయుడు కేవలం పాఠాలను బోధించే వ్యక్తి మాత్రమే కాదు. విద్యార్థి జీవితానికి దిశానిర్దేశం చేసే మార్గదర్శి. ఒక మంచి ఉపాధ్యాయుడు అందించే జ్ఞానం, విలువలు మరియు ప్రోత్సాహం విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దుతాయి. ఈరోజు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతులు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంది. గురువుల బాధ్యతలను అర్థం చేసుకోవడం వారికి విలువైన అనుభవంగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు.అలాగే, "ప్రతి విద్యార్థిలో ఒక గొప్ప భవిష్యత్తు దాగి ఉంటుంది. ఆ భవిష్యత్తును వెలికితీసే బాధ్యత ఉపాధ్యాయులది. విద్యతో పాటు సంస్కారం, క్రమశిక్షణ, మానవతా విలువలను అలవరచుకున్నప్పుడే విద్యార్థి సంపూర్ణ వ్యక్తిత్వాన్ని సాధిస్తాడు" అని అన్నారు.వేడుకల సందర్భంగా పాఠశాల ప్రాంగణం విద్యార్థుల సందడి, ఆనందం . గురువుల పట్ల వారి అభిమానంతో కళకళలాడింది. గురు–శిష్యుల మధ్య ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబించిన ఈ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు పాల్గొన్న ప్రతి ఒక్కరి హృదయాలను హత్తుకుని విజయవంతంగా ముగిశాయి.

లెనిన్ నగర్ చైతన్య విద్యానికేతన్ స్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 05:(సూర్యోదయం):

ఉపాధ్యాయుల సేవలను, త్యాగాలను స్మరించుకుంటూ లెనిన్ నగర్ చైతన్య విద్యానికేతన్ స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి, మహోన్నత విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకలు ఎంతో ఆనందోత్సాహాలతో పాటు భావోద్వేగంగా సాగాయి.ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా విద్యార్థులే ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి తరగతులను నిర్వహించడం నిలిచింది. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లోకి వెళ్లి, వివిధ అంశాలను ఎంతో ఆత్మవిశ్వాసంతో, చక్కగా వివరించారు. వారు పాఠాలను చాలా చక్కగా, అర్థమయ్యే విధంగా బోధించడంతో ఉపాధ్యాయులు వారిని అభినందించారు.ఉపాధ్యాయుల స్థానంలో నిలబడి పాఠాలు బోధించడం ద్వారా గురువుగా ఉండటం వెనుక ఉన్న బాధ్యత, సహనం, కృషిని విద్యార్థులు అనుభవించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు ఉపాధ్యాయుల పట్ల మరింత గౌరవాన్ని కలిగించింది.ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయుల పట్ల గల ప్రేమ, గౌరవం , కృతజ్ఞతలను వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి ఆశీర్వాదాలను తీసుకున్నారు. తమకు అండగా నిలిచి, ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రోత్సహించినందుకు కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి విద్యార్థులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ,"ఉపాధ్యాయుడు కేవలం పాఠాలను బోధించే వ్యక్తి కాదు... ఒక విద్యార్థి జీవితానికి దిశానిర్దేశం చేసే మార్గదర్శి. ఒక మంచి ఉపాధ్యాయుడు అందించే జ్ఞానం, విలువలు , ప్రోత్సాహం విద్యార్థి జీవితాన్ని జీవితాంతం ప్రభావితం చేస్తాయి. ఈరోజు మీరు ఉపాధ్యాయులుగా మారి తరగతులు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంది. ఉపాధ్యాయుల స్థానంలో నిలబడి వారి బాధ్యతను అర్థం చేసుకోవడం మీకు ఒక గొప్ప అనుభవం. భవిష్యత్తులో మీరు ఏ రంగంలో ఉన్నా, మీకు జ్ఞానాన్ని అందించిన గురువులను ఎప్పటికీ గౌరవించాలి" అని అన్నారు."ప్రతి విద్యార్థిలో ఒక మంచి భవిష్యత్తు దాగి ఉంది. ఆ భవిష్యత్తును వెలికి తీసే బాధ్యత ఉపాధ్యాయులది. విద్యతో పాటు సంస్కారం, క్రమశిక్షణ, మానవతా విలువలను నేర్చుకున్నప్పుడే విద్యార్థి సంపూర్ణ వ్యక్తిత్వాన్ని సాధిస్తాడు" అని ఆయన పేర్కొన్నారు. వేడుకల సందర్భంగా పాఠశాల ప్రాంగణం విద్యార్థుల సందడి, ఆనందం మరియు గురువుల పట్ల వారి ప్రేమాభిమానాలతో నిండిపోయింది. గురువు--శిష్యుల అనుబంధానికి ప్రతీకగా నిలిచిన ఈ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అందరి హృదయాలను హత్తుకున్నాయి

యువతను మోసం చేస్తున్న కాంగ్రెస్ : కేపీ వివేకానంద్

కాంగ్రెస్ 1000 రోజుల పాలనకు నిరసనగా బీఆర్ఎస్ ఆందోళన

భారీ సంఖ్యలో పాల్గొన్న యువత, విద్యార్థి విభాగం నాయకులు

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 05:(సూర్యోదయం):

కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనను నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు వారం రోజులపాటు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా నాలుగో రోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆధ్వర్యంలో యువత, విద్యార్థి విభాగం నాయకులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేపీ వివేకానంద్ మాట్లాడుతూ, తెలంగాణలో అధికారమే లక్ష్యంగా యూత్ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ యువతకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి వంటి హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఉద్యోగ ప్రకటనలు విడుదల చేయకుండా యువతను నిరాశపరుస్తోందని ఆరోపించారు. ఉద్యోగాల కోసం యువత రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేస్తుంటే వారి సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకుని అరెస్టులు చేయడం దురదృష్టకరమని

అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ అనేకసార్లు పదవులను త్యాగం చేశారని గుర్తు చేసిన ఆయన, ప్రతిపక్షాలను ప్రశ్నించే హక్కు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం హరిస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై ప్రజలు, యువత ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సింది పోయి ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం సరికాదన్నారు.ప్రస్తుత తరం యువత చైతన్యవంతంగా ఉందని, ఒకసారి మోసపోయినా మరోసారి కాంగ్రెస్ పార్టీ మాటలను నమ్మే పరిస్థితిలో లేదని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ యువత తగిన గుణపాఠం చెబుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, విద్యార్థి విభాగం నాయకులు, యువకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ నగర్ జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సన్మానం

సమాజ నిర్మాతలకు ఘన నివాళి అర్పించిన విద్యార్థులు, సేవా సంస్థ ప్రతినిధులు

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 05 (సూర్యోదయం):

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో నెహ్రూ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె. జెమిని కుమారి సభకు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ అధ్యక్షులు తూటే విజయ్ కుమార్ మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే ఉపాధ్యాయులను సన్మానించుకునే అవకాశం కల్పించిన పాఠశాల ఉపాధ్యాయ బృందానికి, కార్యక్రమ దాత ఓరుగంటి సాయి అఖిల్ గౌడ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గురువుల సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు.ప్రపంచ మానవ హక్కుల సమితి జాతీయ డైరెక్టర్ మధుబాబు చికిలే మాట్లాడుతూ, "జై జవాన్, జై కిసాన్, జై టీచర్" అనే నినాదంతో ఉపాధ్యాయుల ప్రాధాన్యతను కొనియాడారు. దేశ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని ఆయన అన్నారు.కార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ సభ్యులు సాజిత్, నగేష్, కుమార్, బాలల విభాగం కన్వీనర్ సాత్విక, టి.ఎల్. రెడ్డి, ఉపాధ్యాయ బృందం సభ్యులు శ్రీశైలం, రాజమణి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాల్గొని తమ గురువులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఉపాధ్యాయుల సేవలను గుర్తుచేసుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి

- అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా
- కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉంది : కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 05:(సూర్యోదయం):

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పలువురు పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు.బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరి పత్రాలను అందజేశారు. అనారోగ్య చికిత్స ఖర్చులను భరించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులు కొలన్ హన్మంత్ రెడ్డిని ఆశ్రయించగా, ఆయన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం మంజూరు చేయించారు.ఈ సందర్భంగా అముల్య తాడూరికి రూ.29,500, పవన్ కుమార్ తాటిపాములకు రూ.20,000, వంగా మల్లారెడ్డికి రూ.45,000, మొహమ్మద్ అమర్ ఖాన్‌కు రూ.60,000, శ్రీరాములు నిమ్మనగొంటికి రూ.60,000 చొప్పున చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరంగా మారిందని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమం, ఆరోగ్య భద్రత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మహాదేవపురం అధ్యక్షులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బల్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : కూన శ్రీశైలం గౌడ్

- ప్రజల వినతులు స్వీకరించిన కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే
- అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 05:(సూర్యోదయం):

కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ శనివారం షాపూర్ నగర్‌లోని తన నివాసంలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను కలుసుకుని వారి సమస్యలు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా పలు కాలనీలకు చెందిన ప్రజలు తమ ప్రాంతాల్లో నెలకొన్న మంచినీటి సమస్యలు, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, ఇతర మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన అంశాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు వివరించిన సమస్యలను ఓపికగా విన్న కూన శ్రీశైలం గౌడ్, కొన్ని సమస్యలపై సంబంధిత అధికారులతో వెంటనే ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇతర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా తన వంతు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయడమే తన లక్ష్యమని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమ

ప్రజా పక్షం.. ప్రజా గొంతు..
జయ జయహే
సూర్యోదయం
https://suryodhayam.com/
https://epaper.suryodhayam.com/
MANA SHOW
ఆదివారం
6 సెప్టెంబర్
2026

పోలీసుల చొరవ
కుటుంబ సభ్యుల చెంతకు వృద్ధురాలి చేరిక

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 05:(సూర్యోదయం):

కుటుంబ సమస్యల కారణంగా ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిపోయిన 80 ఏళ్ల వృద్ధురాలిని జీడిమెట్ల పోలీసులు క్షేమంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు.జగద్గిరిగుట్ట దేవమ్మ బస్తీకి చెందిన చంద్రమ్మ అనే వృద్ధురాలు ఇంటి నుంచి బయటకు వచ్చి జీడిమెట్ల ప్రాంతంలో తిరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే స్పందించిన జీడిమెట్ల పోలీస్ సిబ్బంది ఆమెను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి వివరాలు సేకరించారు.వృద్ధురాలి కుటుంబ సభ్యుల వివరాలను తెలుసుకున్న పోలీసులు, ఆమె కుమారుడు ఆలీ యాదగిరికి చంద్రమ్మను క్షేమంగా అప్పగించారు. ఇంటి నుంచి వెళ్లిపోయిన తల్లి తిరిగి సురక్షితంగా ఇంటికి చేరడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ జీడిమెట్ల పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయ ప్రాంగణంలో
మద్యం సేవిస్తున్న ముగ్గురు అరెస్ట్
మందలించిన ఆలయ సిబ్బందిపై దాడి.. ముగ్గురిని రిమాండ్‌కు తరలింపు

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 05:(సూర్యోదయం):

గాంధీనగర్‌లోని కట్టమైసమ్మ ఆలయ ప్రాంగణంలో మద్యం సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులను ఆలయానికి చెందిన రాము మందలించడంతో వివాదం తలెత్తింది. దీంతో ఆగ్రహించిన కార్తీక్, రంజిత్, షైరామ్‌లు రాముపై దాడి చేసినట్లు జీడిమెట్ల పోలీసులు తెలిపారు.బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను గుర్తించారు. సెప్టెంబర్ 5న ముగ్గురిని అరెస్ట్ చేసి అనంతరం రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

1000 రోజుల కాంగ్రెస్ పాలనకు ప్రజల హర్షం --
కుత్బుల్లాపూర్‌లో ఘనంగా బైక్ ర్యాలీ
ప్రజా పాలనకు 1000 రోజులు పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణుల ర్యాలీ
సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం : కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 05:(సూర్యోదయం):

కాంగ్రెస్ ప్రజా పాలనకు 1000 రోజులు పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.286వ డివిజన్ కుత్బుల్లాపూర్ నుంచి ప్రారంభమైన భారీ బైక్ ర్యాలీ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల మీదుగా కొనసాగింది. అనంతరం నిర్వహించిన సమావేశానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, జిల్లా కార్యదర్శి జాకీర్, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు బాలప్ప, కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు పిట్ల ప్రవీణ్ కుమార్, పద్మ నగర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, పేట్ బషీరాబాద్ డివిజన్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, గణేష్ నగర్ డివిజన్ అధ్యక్షులు రాధాకృష్ణ, మహిళా డివిజన్ అధ్యక్షురాలు సుజాత యాదవ్, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బి. రంగయ్య, మాజీ డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, గుమ్మడి మధుసూదన్ రాజు, అశ్విని, పద్మ, రేష్మ, జి. అంజయ్య, డి. ఆనంద్, జి. రమేష్, డివిజన్ ఎస్టీ సెల్ అధ్యక్షులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల-షాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

- ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్
- విద్యార్థులు, యువత హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాటం : నాయకులు

చేవెళ్ల, సెప్టెంబర్ 05:(సూర్యోదయం):

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేవెళ్ల నియోజకవర్గంలోని షాబాద్‌లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మాజీ జెడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌తో కలిసి మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయడంతో పాటు జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్‌ను అమలు చేసి నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని కోరారు.విద్యార్థులు, యువత హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని నాయకులు స్పష్టం చేశారు. యువత సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ చేపట్టిన 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో యువతకు క్రికెట్ కిట్లతో పాటు పలువురికి బహుమతులు అందజేశారు.ఈ భారీ ర్యాలీలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, యువజన, విద్యార్థి విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల వేళ 4 రాష్ట్రాల్లో జనగణన

కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది ఉత్తరాఖండ్, పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్, గోవాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉండగా, ఈ రాష్ట్రాల్లో జనగణన ప్రక్రియను కాస్త ముందుగానే నిర్వహించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించి తాజాగా షెడ్యూల్ విడుదల చేసింది. ఈ ఏడాది డిసెంబర్ 1న జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభం కానుండగా, ఇది వచ్చే ఏడాది అంటే 2027 జనవరి 4 వరకు కొనసాగుతుంది. ఈ జనాభా గణనకు సంబంధించిన వివరాల్ని భారత రిజిస్ట్రార్ జనరల్ (=+× – రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా), సెన్సస్ కమిషనర్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ తాజాగా విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఈ 4 రాష్ట్రాల్లోని ప్రజలు ముందుగానే వారి వివరాల్ని నమోదు చేసుకునేందుకు స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) సౌకర్యాన్ని కల్పించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ స్వీయ గణన ఆప్షన్ జనగణన అధికారిక ప్రక్రియ ప్రారంభమయ్యే ముందు 15 రోజులు అంటే 2026 నవంబర్ 16 నుంచి 30వ తేదీ వరకు అవకాశం ఉంటుందని నారాయణ్ తెలిపారు. 2027 జనవరి 5 నుంచి 9 వరకు దీనికి సంబంధించి రివిజనల్ రౌండ్ నిర్వహిస్తామన్నారు. ఈ రివిజనల్ రౌండ్‌లో సవరణలకు అవకాశం ఉంటుందన్నమాట. ఇక్కడ అవసరమైన మార్పులు లేదా ధ్రువీకరణ ప్రక్రియలు వంటివి నిర్వహించే అవకాశం ఉంటుంది. ఉత్తరాఖండ్‌లో మంచుతో కప్పి ఉండే ప్రాంతాల్లో మాత్రం పైన షెడ్యూల్ ప్రకారం జన గణన ప్రక్రియ ఉండదని నారాయణ్ స్పష్టం చేశారు.

ఈ నోటిఫికేషన్ ప్రకారం ఉత్తరాఖండ్ మంచు ప్రాంతాలు మినహా ఈ నాలుగు రాష్ట్రాల్లో 2027 జనగణనకు (సెన్సస్ 2027) రిఫరెన్స్ డేట్‌గా 2027, జనవరి 5 అర్ధరాత్రి 12 గంటలుగా (00:00 ఎతీం) నిర్ణయించారు. అంటే ఈ తేదీ, సమయాలను ప్రామాణికంగా తీసుకొని ఆ లోపే జనగణన ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. మరోవైపు లద్దాఖ్ సహా మంచుతో కప్పి ఉండి రవాణాకు అనుకూలించని జమ్ముకశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతం, అలాగే మంచుతో కప్పబడి ఉండే హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని కొన్ని ప్రాంతాలకు జనగణనకు రిఫరెన్స్ డేట్‌ను 2026, అక్టోబర్ 1 గా నిర్ణయించారు. అంటే ఈ ప్రాంతాల్లో ముందుగానే సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు జనగణన నిర్వహించనున్నట్లు గత నెలలో =+× గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆగస్ట్ 17– 31 మధ్యే ఇక్కడ సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియ జరిగింది. ఈ ప్రాంతాల్లో శీతాకాలంలో పరిస్థితులు అనుకూలించని కారణంగా ముందుకు జరిపారు. ఈ ప్రాంతాల్లోని ప్రత్యేక భౌగోళిక వాతావరణ పరిస్థితుల నేపథ్యంలోనే ఇతర సాధారణ ప్రాంతాలతో కలిపి ఒకేసారి జనాభా లెక్కలు నిర్వహించడం కష్టం కావడంతో ప్రత్యేక షెడ్యూల్ రూపొందించారు.

కేంద్ర ప్రభుత్వం గతంలో 2025 జూన్ నెలలో విడుదల చేసిన ఒక ప్రకటన ప్రకారం– పైన చెప్పిన మంచుతో కప్పబడి ఉండే ప్రాంతాలకు మినహాయించి దేశంలోని మిగతా అన్ని ప్రాంతాలకు 2027 మార్చి 1 ని రిఫరెన్స్ డేట్‌గా నిర్ణయించింది. ఇక గోవా, మణిపూర్, పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల శాసనసభల గడువు 2027 మే నాటికి ముగుస్తుంది. అంటే ఆలోపే ఎన్నికలు నిర్వహించాల్సి వస్తుంది. తీరా ఎన్నికల వేళ జనగణన నిర్వహిస్తే పెద్ద సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ ఉపాధ్యాయుల్ని మోహరించడం కష్టమని అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే ఈ రాష్ట్రాల్లో సెన్సస్ ప్రక్రియను ముందుకు జరిపారు. ఇవి కాకుండా దేశంలోని మిగతా రాష్ట్రాల్లో జనాభా గణన ప్రక్రియ వచ్చే ఏడాది ఫిబ్రవరిలోనే ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ జనగణన ప్రక్రియలో కుటుంబంలోని వ్యక్తులకు సంబంధించిన వివరాలు సహా పలు సామాజిక, ఆర్థిక వివరాల్ని అధికారులు సేకరిస్తారు.

కొవిడ్ వ్యాప్తి కారణంగా వాయిదా

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎనిమిదో సారి జనగణన నిర్వహిస్తుండగా, ఈ ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుంది. ఫస్ట్ ఫేజ్‌లో ఇళ్ల జాబితా, గణన ఉంటుంది. రెండో దశలో జనాభా లెక్కల్ని సేకరిస్తారు. ప్రస్తుత 2027 జనగణన ప్రక్రియ 2021లోనే జరగాల్సి ఉన్నప్పటికీ కొవిడ్–19 వ్యాప్తి కారణంగా ఇది వాయిదాపడింది. ఈ సెన్సస్ ప్రక్రియ నిర్వహణ కోసం కేంద్రం భారీగా ఖర్చు చేస్తోంది. ఏకంగా రూ. 11,718 కోట్ల విడుదలకు కేంద్ర కేబినెట్ ఆమోదించింది.

మీడియా రంగం విశ్వసనీయత కోల్పోతోంది

ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. అయితే ప్రస్తుతం విశ్వసనీయత సంక్షోభం మీడియా రంగం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యగా మారిందని వ్యాఖ్యానించారు. అన్ని రంగాల్లోనూ క్రెడిబిలిటీ తగ్గుతున్న ప్పటికీ, మీడియా రంగంలోనే ఈ సమస్య మరింత తీవ్రంగా కనిపిస్తోందని స్పష్టం చేశారు. నాగ్‌పూర్‌లో జరిగిన ఐఐఎం నాగ్‌పూర్ మీడియా కాన్క్లేవ్ 2026లో 'మీడియా, లీడర్‌షిప్ అండ్ ది న్యూ వరల్డ్ ఆర్డర్' అనే థీమ్‌తో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన గడ్కరీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఎడిటర్ ఇన్ చీఫ్ విజయ్ జోషి, బిజినెస్ స్టాండర్డ్ ఎడిటోరియల్ డైరెక్టర్ ఏకే భట్టాచార్య, బ్లిట్జ్ ఇండియా మీడియా గ్రూప్ ఛైర్మన్, ఎడిటర్ ఇన్ చీఫ్ దీపక్ ద్వివేది తదితరులు హాజరయ్యారు. భారత్ ప్రజాస్వామ్యానికి తల్లి లాంటిదని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశ మని గడ్కరీ అన్నారు. ప్రజాస్వామ్యంలో మంచి మార్పు రావా లంటే దాని కీలక వ్యవస్థలు సమర్థంగా పనిచేయాల్సిన అవ సరం ఉందని నొక్కిచెప్పారు. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వా మ్యంలోని నాలుగు స్తంభాలైన శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయవ్యవస్థ, మీడియా తమ బాధ్యతల్ని చక్కగా నిర్వర్తించాలి. ప్రజాస్వామ్యం పురోగతికి, అభివృద్ధికి స్వతంత్ర, నిష్పక్షపాత న్యాయవ్యవస్థతో పాటు స్వతంత్ర మీడియా కూడా అవసరమని అప్పుడే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని గడ్కరీ పేర్కొన్నారు.

రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు సహజమే

ప్రజాస్వామ్యానికి రాజకీయాలు, రాజకీయ పార్టీలు అతిపెద్ద బలమని కేంద్ర మంత్రి తెలిపారు. అయితే రాజకీయాల్లో అభిప్రాయ భేదాలు, సిద్ధాంతపరమైన విభేదాలు ఉండటం సహజమేనని గడ్కరీ చెప్పారు. 'ఒక వ్యక్తి లేదా పార్టీ తాను నమ్మిన సిద్ధాంతం పట్ల నిబద్ధతతో ఉండాలి. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి సామాజిక, ఆర్థిక, విద్య సహా పలు అంశాలపై ప్రజల్లో అవగాహన పెంచడం కూడా అవసరమే. ప్రజలకు ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన ఉండటంతో పాటు వాటి పట్ల నిబద్ధత కలిగి ఉండటం కూడా చాలా ముఖ్యం' అని గడ్కరీ స్పష్టం చేశారు.

మీడియా క్రెడిబిలిటీనే బాగా పడిపోయింది

21వ శతాబ్దంలో ఏ రంగానికైనా విశ్వసనీయత, మంచి పేరు (గుడ్‌విల్), నిజాయతీనే అతిపెద్ద పెట్టుబడులు అని గడ్కరీ పేర్కొన్నారు. అన్ని రంగాల్లో క్రెడిబిలిటీ కొంత తగ్గిందని, కానీ మీడియాలో మాత్రం విశ్వసనీయత చాలా ఎక్కువగా పడిపోయిందని ఆయన వ్యాఖ్యానించారు. అయితే ఇక్కడ అన్ని మీడియా సంస్థలు తమ విశ్వసనీయత కోల్పోయాయని తాను చెప్పట్లేదని స్పష్టం చేశారు. మీడియా తన విశ్వసనీయతను తిరిగి ఎలా సాధించాలనే దానిపై ఆలోచించాల్సిన అవసరం ఉందని గడ్కరీ సూచించారు. గతంలో కొన్ని పత్రికలు సహా మీడియా సంస్థలు ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో తామే నిర్ణయించగలమన్న స్థాయిలో మాట్లాడేవని గడ్కరీ తన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. అయితే సోషల్ మీడియా రాకతో పరిస్థితి పూర్తిగా మారి పోయిందని అన్నారు. మీడియాతో పాటు రాజకీయాల్లో కూడా విశ్వసనీయత సంక్షోభం ఉందని పేర్కొన్న గడ్కరీ, అన్ని రంగా ల్లోనూ సమస్య ఉన్నప్పటికీ మీడియా రంగంలో క్రెడిబిలిటీ సంక్షోభమే అతిపెద్ద సమస్య అని అభిప్రాయపడ్డారు. అందుకే దీనిని తిరిగి తెచ్చుకునేందుకు జర్నలిస్టులు ప్రజలు, సమాజం, దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వార్తలు రాయాలని గడ్కరీ సూచించారు. జర్నలిజంలో నాణ్యతతో పాటు వృత్తి విలువలను కాపాడుకోవాలని అన్నారు. రాబోయే రోజుల్లో తమ విశ్వసనీయతను కాపాడుకుంటూ, వృత్తి ప్రాథమిక విలువలను గౌరవించే మీడియా సంస్థలు, జర్నలిస్టులే నిలదొక్కుకుంటారని గడ్కరీ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం, సామాజిక న్యాయం, జాతీయ ప్రయోజనాలను కాపాడటం, ప్రజలకు వాస్తవ సమాచారం చేరవేయడం వంటి అంశాలపై మీడియా దృష్టి పెట్టాలని సూచించారు. ఇవన్నీ భారత్‌ను విశ్వగురుగా ఎదిగేందుకు దోహదపడతాయని గడ్కరీ ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాట్లాడిన ఐఐఎం నాగ్‌పూర్ డైరెక్టర్ డాక్టర్ భీమరాయ మెట్రి– దేశ అభివృద్ధిలో నేటి యువత కీలక పాత్ర పోషించనుందని అన్నారు.